

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 4 ఫిబ్రవరి 2026 పేజీలు 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట


## నల్లగొండ ప్రజలతో నాది ఆత్మీయబంధం

5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

నల్లగొండ నే నా ఇల్లు, నల్లగొండ నే నా ప్రాణం

నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతా

ఎన్నికల ప్రచారంలో రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు."5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదనీ, నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధమన్నారు. నల్లగొండ నే నా ఇల్లు, నల్లగొండ నే నా ప్రాణం,నల్లగొండ నే నా కుటుంబం,నల్లగొండ నే నా జీవితమని,పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు. నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని, అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యంమని,10ఏళ్లు అధికారంలో (మిగతావార్త 2వ పేజీలో)

## ప్రతిపోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించాలి: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న ఎస్పీ నరసింహ



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో. మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. పూర్తిగా ఎన్నికలను శాంతియుతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగార్స్ ను ముందస్తు బైండోవర్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రత పరమైన మిగతావార్త 2వ పేజీలో)

## సిబ్బంది విధిగా పోస్టర్ బ్యాలెట్ వినియోగించుకోవాలి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది విధిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వి.సి హాల్ నందు జిల్లాలో ని మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లతో మున్సిపల్ ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లలో సంబంధిత మున్సిపాలిటీకి చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసిన తదుపరి సాధారణ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదని, కావున అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ అన్నారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డివిజనల్ పిఓ నారాయణరెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారదర్శక పోలింగ్ నిర్వహణకు రాండమైజేషన్ విధానం



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 162 వార్డులు,475 పోలింగ్ స్టేషన్లు ఉండగా,20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు.పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,తదితరులు హాజరయ్యారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఆర్డీవో శ్రీనివాసులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**రీ సర్వే తో రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆర్ ఓ ఆర్ యాక్ట్ (భూ భారతి)-2024 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని గానుగబండ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిగా పాల్గొ ని మాట్లాడుతూ రీ-సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు.రీ--సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, దశల వారీగా అమలు చేస్తామని వెల్లడించారు. ముందుగా గ్రామ సరిహద్దుల నిర్ణయించి అనంతరం ప్రభుత్వ భూముల సర్వే, ఆ తర్వాత రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని వివరించారు. రైతులు సహకరించి రి సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారఈ కార్యక్రమంలో గానుగుబండ సర్పంచి కడియాల పద్మ అప్పయ్య, కొండయ్య గూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి, సర్వే డివిజనల్ ఇన్స్పెక్టర్ వంశీ, తహసీల్దార్ స్రవంతి మండల సర్వేయర్ భాస్కర్, మండల గిర్దవర్ ప్రవీణ్, రాంబాబు, కృష్ణవేణి గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లగొండ ప్రజలతో నాది ఆత్మీయబంధం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ..పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని,నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ,కులం, మతం బేదం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని, అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రాం రెడ్డి పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

## 8 మోటార్ సైకిళ్లు,4 స్మార్ట్ ఫోన్లు స్వాధీనంః అడిషనల్ ఎస్పీ జి. రమేష్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** మోటార్ సైకిళ్ల దొంగతనానికి పాల్పడిన ఇద్దరు ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు అడిషనల్ ఎస్పీ జీ. రమేష్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వర్స మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మూట సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 7 లక్షల విలువైన ఎనిమిది మోటార్ సైకిళ్ల ను, నాలుగు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణానికి చెందిన పగిళ్ల శివకుమార్, రంగారెడ్డి జిల్లా భవాని కాలనీ, రాజేంద్రనగర్ కు చెందిన ఇద్దరు నిధులను అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరు బాల నేరస్తులను కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారని వివరించారు. ఏపీ కడప జిల్లా చెందిన పళ్లెం నరసయ్య కేతపల్లి సాయి కృష్ణ హోటల్ వద్ద బైక్ పార్క్ చేసి నిద్రించగా మరుసటి రోజు ఉదయం లేచి చూడగా బైక్ కనిపించలేదు దీంతో తీతబలి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మోటార్ దొంగతనాల కేసును నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో కొర్ల పహాడ్ ఎక్స్ రోడ్ వద్ద విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కేతపల్లి ఎస్ఐ సిబ్బంది తనిఖీ చేస్తున్న గా రెండు మోటార్ సైకిల్ పై నలుగురు వ్యక్తులు విజయవాడ వైపు వస్తు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఏ వన్ పగిళ్ల శివకుమార్ గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక హత్య కేసులో చర్లపల్లి జైలుకు వెళ్ళగా అక్కడ పరిచయమైన ఎటు అలుగు వంశీకృష్ణతో కలిసి కేతపల్లి, నార్కట్ పల్లి, సూర్యాపేట, కోదాడ, చౌటుప్పల్, హైదరాబాద్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఎనిమిది మోటార్ సైకిల్ దొంగతనాలు చేసినట్లుఒప్పుగా వాటిని స్వాధీనం చేసుకొని వారిని రిమైండ్ పంపినట్లు వివరించారు.మరో ఇద్దరు బాలనేరస్తులు జలసాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో మోటార్ సైకిల్ పాల్పడినట్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి, సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, కేతపల్లి ఎస్సై సతీష్, చంద్రశేఖర్ రెడ్డి విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, వహీద్ పాల్గొన్నారు. అదనపు ఎస్పీ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతిపోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

(మొదటిపేజీ తరువాయి)

అంశాల గురించి, బందోబస్తు ఏర్పాట్లు గురించి, పోలింగ్ సామాగ్రి భద్రత, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిపై చర్యలు, ప్రలోబాల నివారణ, చెక్ పోస్ట్ లలో తనిఖీల గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ వివరించారు. మద్యం అమ్మకాలు పై నిఘా ఉంచి కేసులు నమోదు చేసినట్లు తెలిపినారు, నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహణకు అనుమతులు ఇవ్వడంలేదు అని, భానాసంచా, డీజే లపై నిషేదం ఉన్నదని తెలిపినారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సీఐలు వెంకటయ్య, రామారావు, ఎలక్షన్స్ సెల్ ఎస్ఐ లు రాంబాబు, అనిల్ రెడ్డి, పోలీస్ ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆందోళన

కోదాడ,మేజర్ న్యూస్:



కాంగ్రెస్ పాలనలో కోదాడ కు చేసిన అభివృద్ధి పేరుతో ఓటు అడిగే దమ్ములేకనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి ఏకగ్రీవాలు చేసుకున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు.కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగిస్తున్న అక్రమ, అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మంగళవారం సాయంత్రం గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూకోదాడ మున్సిపాలిటీకి సంబంధించిన మొత్తం 35 వార్డులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి బీ-ఫారమ్‌లు అందించామని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రజాస్వామ్య విరుద్ధ మార్గాలను ఎంచుకొని, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులు, ప్రలోభాలతో ఏకగ్రీవాలు సాధించేందుకు కుట్రలు పన్నారు అని అన్నారు. 11వ వార్డులో బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థి శ్రీ డి. గీత సత్య ప్రసాద్ గత వారం రోజులుగా తీవ్రంగా బెదిరించి, చివరకు కిడ్నాప్ చేసి నామినేషన్ ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేయడం అత్యంత దారుణమైన చర్య. అంతేకాకుండా అదే వార్డులో హిందూ మహిళా అభ్యర్థి మామిడి దివ్యశ్రీ ని ప్రలోభాలకు లోనుచేసి, ఒక హిందూ మహిళకు ముస్లిం బురఖా ధరింపజేసి నామినేషన్ ఉపసంహరణ చేయించడం ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర దాడి అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, సిఎస్ కు,జిల్లా కలెక్టర్ కు, డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయుం తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**ఎన్నికల నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.భువనగిరి మున్సిపాలిటీ లో మంగళవారం పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు.. పీఓ, ఏపీఓలు ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంటు,ఏజెంట్ల సమక్షం లోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం వంటి అంశాలు వివరించారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూకతతో వ్యవహరించా లని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్నికల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ రామలింగం, పిఓ,ఏపి ఓలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బి ఫామ్స్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే భగత్



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్: నందికొండ మున్సిపల్నాగార్జునసాగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేసే అభ్యర్థులకు భీ ఫాం లు అందజేసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ . ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ 12 వార్డులకు గాను 12 బి ఫార్మ్సు ను బరిలో నిలిచిన అభ్యర్థులకు నందికొండ మున్సిపాలిటీ సీనియర్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఫామ్స్ ను అందజేశారు. బి ఫాన్స్ అందుకున్న వారిలో వరుస గాఒకటో వార్డు నుండిపమ్మి శ్రావణి రెడ్డి (జనార్దన్ రెడ్డి), రెండవ వార్డ్ నుండి మొహ్మద్ ఘని. మూడవ వార్డు నుండి పుట్టపాక హర్ష వర్ధన్, నాలుగవ వార్డు నుండి యల్ల అన్నపూర్ణ (విజయ్),ఐదవ వార్డు నుండి లింగాల పెద్దులు, ఆరవ వార్డు నుండి సపావత్ చంద్రమౌళి నాయక్, ఏడవ వార్డు నుండి సయ్యద్ షాహెదాబేగం (అబ్దుల్ ఖాదర్), 8వ వార్డు నుండి నకిరేకంటి రమణమ్మ (సైదులు), తొమ్మిదవ వార్డునుండి బత్తుల శేఖర్‌బాబు, పదవవార్డు నుండి కొడ సరోజ (నూకరాజు), 11వ వార్డు నుండి హిరేకార్ రమేష్ జి, 12వ వార్డు నుండి ఎర్రమంజు శ్రీ బి ఫాన్స్ అందుకున్న వారిలో ఉన్నారుని భగత్ తెలి పారు. ఈ సందర్భంగాఅభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసే ఆ అవార్డులలో గెలిచి నందికొండ మున్సిపాలిటీకి సేవ చేయాలని కోరారు.

# మళ్లీ పంజా విసిరిన పెద్ద పులి.. బసంతపురంలో లేగ దూడ హతం

## -పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

## -ఇప్పటివరకు ఏడు పశువుల మృత్యువాత



**రాజపేట,మేజర్ న్యూస్:** పెద్దపులి మళ్లీ పంజా విసిరింది. సోమవారం రాత్రి రాజపేట మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన లేగదుడపై దాడి చేసి హతమార్చింది. దీంతో తుర్కపల్లి,యాదగిరిగుట్ట, రాజపేట మండలాల్లో సుమారు 7 పశువులపై ఇప్పటివరకు దాడి చేసి చంపింది. పులిని పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు వేస్తున్న వ్యూహాలకు, అంచనాలకి చిక్కకుండా పెద్దపులి సంచరిస్తోంది. తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, రాళ్ల జనగాం గ్రామాల్లో పశువుల పై దాడి చేసి హతమార్చింది. ఫారెస్ట్ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేశారు. అయితే వారు ఊహించిన దాని కన్నా భిన్నంగా పెద్దపులి సిద్దిపేట జిల్లా వైపు ప్రయాణం సాగించి తిరిగి మళ్లీ వ్యూహం మార్చుకొని యాదాద్రి జిల్లాలోకి ప్రవేశించింది, పెద్దపులి ఎప్పుడైనా తను పర్యటించిన ప్రాంతాల్లోనే మళ్లీ పర్యటించే అవకాశం ఉండదని భావిస్తున్న తమకుఅంతు చిక్కకుండా పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. మంగళవారం మండలంలోని బసంతపురం గ్రామంలో పులి దాడిలో మృతి చెందిన లేగ దూడ ఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జిల్లాలోని రాజపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో పులి సంచరిస్తుందని పులిని పట్టుకోవడానికి చేసే ప్రయత్నాలపై అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. అటవీ శాఖ అధికారులు పులిని పట్టుకోవడానికి, ఆదిలాబాద్ నుంచి ఎనిమల్ ట్రాకర్స్, ధర్మాల్డ్రోన్ ను ఉపయోగించి పులి సంచరిస్తున్న ప్రదేశాలను వీడియో తీయడం ట్రాప్ కెమెరా, పులిని బంధించడానికి బోన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రత్యేకంగా అడవి ప్రాంతాలకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని వ్యాసాయ పనులను నిమిత్తం వెళ్ళేటప్పుడు గుంపులుగా వెళ్లాలని తెలిపారు. రాత్రి వేళల్లో పశువులను బయట ఉంచకుండా పాకాలలో ఉంచి, వెల్తురు ఉండేలా చూసుకోవాలన్నారు . పులి అడుగుజాడలను గమనిస్తూ దాన్ని పట్టుకొని అడవిలోకి పంపించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు సాయంత్రం ఐదు గంటల లోపు ఇళ్లలోకి చేరుకొని, ఉదయం ఏడు గంటలకు మళ్ళీ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ ప్రదీప్ కుమార్, ఎంపీడీవో నాగవేణి, వివిధ గ్రామాల సర్పంచులు మరియు, పోలీస్, ఫారెస్ట్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట వెంకన్న ఇంటింటి ప్రచారానికి అనుహ్య స్పందన

**మాడ్గులపల్లి,మేజర్ న్యూస్ :** నల్గొండ మున్సిపాల్ కార్పొరేషన్ 36 డివిజన్ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తనను వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని 36వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పుట్ట వెంకన్న గౌడ్ అన్నారు. మంగళవారం 36వ డివిజన్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు మద్దతు దారులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేతృత్వంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. పుట్ట వెంకన్న చేపట్టిన ఇంటింటి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనుహ్య స్పందన కనిపిస్తుంది. ఈ సందర్భంగా వెంకన్న మాటాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి ఆదరించి కార్పొరేటర్ గా గెలిపించినట్లయితే 36వ డివిజన్ లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

# లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తిపై దుండగుడి దాడి



**చిట్యాల,మేజర్ న్యూస్:** లిఫ్ట్ అడిగినఓగుర్తుతెలియని వ్యక్తిని మానవతా దృక్పథంతో కారులో ఎక్కించుకున్న వ్యక్తి పై దుండగుడు కత్తితో దాడి చేసిన దారుణ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. నల్గొండ నుండి వ్యక్తిగత పనుల నిమిత్తం తన కారులో హైదరాబాద్ బయలుదేరినఇమ్రాన్అనే వ్యక్తి, మార్గమధ్యలో నార్కెట్పల్లి వద్ద లిఫ్ట్ అడిగిన ఓ గుర్తుతెలియని వ్యక్తిని మానవతా దృక్పథంతో కారులో ఎక్కించుకున్నాడు. అయితే చిట్యాల సమీపానికి చేరుకోగానే, ఆ వ్యక్తి అకస్మాత్తుగా ఇమ్రాన్పై కత్తితో దాడి చేశాడు. ఇమ్రాన్ మెడతో పాటు శరీరంపై విచక్షణ లేకుండా కత్తితో దాడికి పాల్పడ్డాడు. అతని సెల్ఫోన్ మరియు నగదు లాక్కునేందుకు దుండగుడు ప్రయత్నించగా, తీవ్ర గాయాల మధ్య కూడా ఇమ్రాన్ ధైర్యంగా ప్రతిఘటించడంతో, భయాందోళనకు గురైన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఇమ్రాన్ను గమ నించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్కు సమాచారం అందిం చారు. అతడిని తక్షణమే సమీప ఆసుపత్రికి తం ˘లించి చికిత్స అందిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని ప్రాథమిక సమాచారం. హైవేలపై లిఫ్ట్ ఇచ్చే విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.

# అధికార పార్టీ నాయకుల ఆగడాలు తగదుః గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని తమ పార్టీ కి చెందిన 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల సాయిని అక్రమంగా కొనుగోలు చేయడం అన్యాయమని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు మంగళవారం సాయంత్రం గొంగిడి నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే ఇతర నాయకులు సుమారు మూడు కోట్లకు అక్రమంగా కొనుగోలు చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదని ఇది ప్రజాస్వాముకమని అన్నారు. ఇటువంటివి ప్రజలు సహించరని అన్నారు.ప్రజలు అధికార పార్టీ నాయకుల అవడాలకు సరైన బుద్ధి చెబుతారని నిమర్శించారు. ఇప్పటికైనా వారు తమ అరాచకాలు ఆపకపోతే తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు. ప్రధానంగా ప్రజాస్వామ్య వాదులంతా ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో ఖండించాలని అన్నారు. పదో వార్డు అభ్యర్థి తో పాటు మరో నలుగురు తమ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఇదేవిధంగా ప్రలోభాలకు గురి చేశారని విమర్శించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, నాయకులు ఇమ్మడి రామిరెడ్డి, బాపట్ల నరహరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారం లను అందచేసిన ఎమ్మెల్యే కుంభం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులకు భీం -- ఫారంలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు వీరే.... 1వ వార్డు గుండ్ల నవనీత వేణు గౌడ్, 2వ వార్డు కొండమడుగు ఎల్ల స్వామి, 3వ వార్డు రావుల జంగయ్య, 4వ వార్డు నల్ల నాగేశ్వర్, 5వ వార్డు బాత్క శంకర్ యాదవ్ ,6వ వార్డు గంజి జయమ్మ గణేష్ ,7వ వార్డు మంగళపల్లి లావణ్య రమేష్, 8వ వార్డు దేవరాయ కుమార్ ,9వ వార్డు భోగ భానుమతి విష్ణు, 10వ వార్డు కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ,11వ వార్డు కుడికాల రామ్ నరసింహ, 12వ వార్డు , చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, 13వ వార్డు సురపల్లి రాధిక రమేష్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో అక్రమాలను అరికట్టాలి



బీబీనగర్,మేజర్న్యూ స్: బీబీనగర్ ఎయిమ్స్ లో జరుగుతున్న అనుమానాస్పద అక్రమాలను అరికట్టాలని కోరుతూ కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డికి టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బీబీనగర్ ఎయిమ్స్ లో సంబంధిత కొన్ని అంశాలలో అనుమానాస్పద అక్రమాలు జరుగుతున్నాయని నా వద్ద కొన్ని ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని అన్నారు.ఈ అంశం ప్రజాధనం వినియోగం, పారదర్శకత,పౌరులహక్కులకు సంబంధించినవీఅన్నారు.సంబంధిత అధికారులతో సమగ్రవిచారణజరిపించి అక్రమాలకుపాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో 49 మంది అభ్యర్థులు




**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 12 వార్డులకు, 49 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు. ప్రధాన పార్టీల నుంచి బీఫామ్ రాకున్న తగ్గేదేలే అనుకొని కొంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఒకటో వార్డు నుంచి నలుగురు, రెండో వార్డు నుంచి ఐదుగురు, మూడో వార్డు నుంచి ఐదుగురు, నాలుగో వార్డ్ నుంచి నలుగురు, 5వ వార్డు నుంచి ఐదుగురు, ఆరో వార్డు నుంచి ముగ్గురు,ఏడవ వార్డు నుంచి ముగ్గురు, ఎనిమిదో వార్డు నుంచి నలుగురు, తొమ్మిదో వార్డు నుంచి ముగ్గురు, పదో వార్డు నుంచి నలుగురు, 11వ వార్డు నుంచి నలుగురు, 12వ వార్డు నుంచి ఐదుగురు, అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 31 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బీఫాంసు వస్తదనుకున్న ఆశావాహులు కొందరు నిరాశకు గురికాగా, బుజ్జగింపులతో ఉపసంహరణ చేసుకున్నారు.మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు.

# బిజెపి అభ్యర్థులకు బీఫాములు అందజేత

**కోదాడ, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఎన్నికల కార్యాలయాన్ని కోదాడ పట్టణంలో మంగళవారం కోదాడఎలక్షన్ ఇంచార్జ్ దండ మురళిధర్ రెడ్డి రుక్మారావులు ప్రారంభిచారు. అనంతరం జరిగిన సమావేశంలో కోదాడ మున్సిపల్ బీజేపీ అభ్యర్థులు కు బి ఫారంలను అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లొ జిల్లా అధ్యక్షురాలు శ్రీ లతా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ రావు,రాష్ట్ర నాయకులు బొలుశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన,జిల్లా ఉపాధ్యాక్షులు మళ్ళిబోయిన వెంకటేష్ బాబు,యదా రమేష్, యస్వంత్,జిల్లా కార్య దర్శి కళావతి రాధా కృష్ణ, టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్, చిలుకూరి శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ 28వ వార్డు చిట్టిపోల్ సువర్ణ మంగళవారం ఘనంగా డప్పు వాయిద్యాలతో ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టుకుంటూ భారతీయ జనతా పార్టీని గెలిపి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది అదేవిధంగా 28వ వార్డు అభ్యర్థిగా బలపరిచిన శ్రీధర్ ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొని భారతీయ జనతా పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి చిట్టి పోల్ సువర్ణ ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు గెలిచిన తర్వాత వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏలే చంద్రశేఖర్ గామరాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి పాశం భాస్కర్ నల్ల నర్సింగ్ రావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరి లావణ్య శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు జన్నెపల్లి శ్యాంసుందర్ రెడ్డి సీనియర్ నాయకులు మహిళా నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేశారు భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణంలో



బిజెపి జెండా ఎగరవేసి చైర్మన్ పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో మల్యాల వేణుగోపాల్ మల్లారెడ్డి ఎదగన సంతోష్ కుమార్ చిట్టిపోలు శ్రీధర్ వెల్దుర్తి గోపీనాథ్ వెల్దుర్తి శ్రీనాథ్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి చంద్రకళ ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక



**హాలియా, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో అనుములలో ఉన్నటువంటి 10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పిల్లి చంద్రకళ - ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

## బీజేపీకి సంజయ్ దాస్ రాజీనామా

**చిట్యాల,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పదవవా వార్డు బిజెపి అభ్యర్థి కూనూరు సంజయ్ దాస్‌గౌడ్. వ్యక్తి గత కారణాల వల్ల బీజేపీ క్రియా శీలక సభ్యత్వానికి పార్టీకి మంగళ వారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బి ఫారంలను అందజేత



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భువనగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారము పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్స్ నంద్యాల దయాకర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు డా.తుంగ బాలు బీఫారం లను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పోచంపల్లి మున్సిపాలిటి పై గులాబీ జెండాను ఎగురవేసేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు వీరే... 1వ వార్డు సన్న అనిత నరసింహ, 2వ వార్డు కొండమడుగు రవి, 3వ వార్డు ఏనుగు జంగారెడ్డి, 4వ వార్డు పెద్దల చక్రపాణి, 5వ వార్డు బాత్క లింగస్వామి, 6వ వార్డు కర్నాటి వరలక్ష్మి నరసింహ,7వ వార్డు రాపోలు కావ్య వేణు, 8వ వార్డు దేవరాయ శివ లింగం, 9వ వార్డు జల్ది అంజమ్మ నరసింహ , 10వ వార్డు చేరాల లహరి కిరణ్ కుమార్, 11వ వార్డు కుడికాల బలరాం, 12వ వార్డు గుండు మధు, 13వ వార్డు చింతకింది శ్వేత కిరణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాటీ సుధాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సీత వెంకటేశ్ ,కార్యదర్శి సీత శ్రవణ్ కుమార్ , గోరంటి ప్రదీప్ రెడ్డి ,మక్బూల్,మాజీ యూత్ అధ్యక్షులు వేముల సుమన్ గౌడ్, చింతకింది కిరణ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.
పట్టణాల్లో బీఆర్ఎస్ నే గెలిపించండి

## బీ ఫామ్ లు అందజేసిన శాసనసభ్యులు జయవీర్ రెడ్డి



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు బి ఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి మరియు పట్టణ నాయకులతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులకు బి ఫాన్స్ అందజేసి పోటీలో ఉన్న అభ్యర్థులు అంతా గెలిచి రావాలని పిలుపునిచ్చారు. నందికొండ మున్సిపాలిటీ వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్స్ అందుకున్న వారిలో వరుసగా ఒకటో వార్డు నుండి యాడికి నాగమల్లేశ్వరి, రెండవ వార్డ్ నుండి నటువ నరేందర్, మూడవ వార్డు నుండి గోడవర్తి రాజా ప్రసాద్, నాలుగవ వార్డు నుండి మంద గౌతమి రఘువీర్ బిన్నీ, ఐదవ వార్డు నుండి పాయార్థసాగర్ బాబురావు, ఆరవ వార్డు నుండి ఆంగోతు చందు నాయక్, ఏడవ వార్డు నుండి మైలపల్లి జానకి, 8వ వార్డు నుండి దేవల్ల శివపార్వతి, 9వ వార్డు నుండి ఈర్ల రామకృష్ణ, పదవ వార్డు నుండి వి. వేనిషా, 11వ నుండి పగడాల నాగరాజు యాదవ్, 12వ వార్డు నుండి మానస స్వర్ణ లకు బి ఫాన్స్ అందజేశామని శాసనసభ్యులు జైవీర్ రెడ్డి ప్రకటించారు.

## మూడో వార్డ్ ఏకగ్రీవ కౌన్సిలర్ గా సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలోని 28 వార్డులు నామినేషన్ల ఉపసం హరణమంగళవారం ముగిసింది మూడో వార్డు నుండి సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసి ఉన్నారు ప్రతిపక్ష పార్టీ అబ ్యర్థి బిఆర్ఎస్ పార్టీ తమ



నామినేషన్ను ఉపసంహరించుకోవడంతో ఎన్నికల అధికారి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ప్రకటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవ వార్డు ప్రజలకు రుణ పడి ఉంటాము మంత్రి నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆశీస్సులతో మూడో వార్డును అభివృద్ధి పథంలో ఉంచుతామని వారి ఆశీస్సులతో మరింత సేవ చేస్తామని వారన్నారు దీంతో అక్కడ పోటీ చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సూపరింటెండెంట్ గా శ్రవణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ




**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ గా ఎం శ్రవణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో గతంలో విధులు నిర్వహించిన సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆస్థానం కాళీ కావడంతో భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ కుమార్ సూపరిండెంట్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు గంధమల్ల సాయికృష్ణ గౌడ్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.గత రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో పట్టణ ప్రజలకు చేసింది ఏమి లేదని ,అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఆయన ఆరోపించారు. పట్టణ ప్రాంత ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రశ్నించే గొంతు అయినటువంటి బిఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని, ఆయన కోరారు.గత 10 సంవత్సరాల్లో మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ ఎంతో అభివృధి చేశారని గుర్తుచేశారు.ప్రస్తుతం మున్సిపల్ మంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పించ లేదని,గంధమల్ల సాయికృష్ణ గౌడ్ అన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి ముక్కులు సమర్పించుకున్నారు. మరి కొంతమంది భక్తులు డప్పు చప్పులతో బోనాలను ఊరేగింపుగా నిర్వహిస్తూ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి కుంకుమా ర్చనలు, అభిషేకాలు, చేరే, సరే,ఒడి బియ్యం సమర్పించుకున్నారు. ఇదిలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు అవివై, శ్రీను, నాగరాజు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారిగా చైర్మన్ అభ్యర్థులను ప్రకటించకుండానే బరిలోకి పార్టీలు

**కాంగ్రెస్ నుండి చైర్మన్ రైస్ లో ఎర్నేని కుసుమ బాబు, పారా సత్యవతి, దేవరపల్లి మల్లీశ్వరి, గుండపనేని పద్మ**

**వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్న మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి**

**బీఆర్ఎస్ నుండి ప్రచారంలో లేని ఎవరి పేరు**




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు మున్సిపాలిటీగా ఏర్పడి రెండుసార్లు జరిగిన ఎన్నికల్లోను ముందుగా సర్పంచ్ చైర్మన్ అభ్యర్థులను ప్రకటించిబరిలోకి దిగేవి పార్టీలు.కానీ అందుకు భిన్నం గా ప్రస్తుతం మూడోసారి ప్రస్తుతంమున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికల్లో కాం గ్రెస్ బారాస పార్టీలు చైర్మన్ అభ్యర్థులను ప్రకటించకుండా మొదటి సారిగా బరిలోకి దిగుతున్నాయి.అధికార కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ రైస్ లో నాలుగు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారిలో ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, పారా సత్యవతి సీతయ్య, దేవరపల్లి మల్లీశ్వరి రెడ్డి, గుండ పనేని పద్మ నాగేశ్వరరావు ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. పోటీ ఎక్కువగా ఉండటంతో మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఎవరు పేర్లు ప్రకటించకుండా కౌన్సిలర్ గా 35 వార్డులలో ఒక రెబల్ అభ్యర్థి కూడా లేకుండా టికెట్లు ఇచ్చి ముందు గెలిచి రండి అంటూ ఊహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అభ్యర్థులకు ఆర్థికపరమైన అంశాలను వారే చూస్తున్నట్లు సమాచారం. ముందుగానే చైర్మన్ అభ్యర్థిని ప్రకటిస్తే ఒకరిని ఒకరు ఓడించుకునే అవకాశం ఉందని పిసిసి నుండి గట్టి ఆదేశాలు ఉండటంతో ఆ విధంగా ముందుకు పోతున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు వార్డులు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం చేసుకోగా మిగిలిన 32 వార్డపై మంత్రి ఎమ్మెల్యే సీరియస్గా దృష్టి పెట్టి వార్డు కమిటీలు వేసి ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ నుండి చైర్మన్ అభ్యర్థి పేరు ఎవరిది కూడా బయటకి ప్రచారంలో లేదు.

## డివిజన్ స్థాయి క్రీడలకు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు

**అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల, మేజర్ న్యూస్:** సీఎం కప్ లో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన డివిజన్ స్థాయి క్రీడల ఎంపికలో ఆక్స్ఫర్డ్ స్కూలుకు చెందిన విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని చక్కని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన సుమయ్య, పి సాక్షర, హాసిని, పి అక్షర, సిహెచ్ అక్షర, జోహా, ఝాన్సీ లు డివిజన్ కు ఎంపిక కాగా వాలీ బాల్ క్రీడలో రేహాన్, ఆసిఫ్ లు ఎంపికయ్యారు. మంగళవారం స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులను, నకిరేకల్ నియోజక వర్గం శాసన సభ్యులు వేముల వీరేశం, ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ లు,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఈటి లింగస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫాంల అందజేత



**చిట్యాల,మేజర్ న్యూస్:**చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మంగళవారం చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులకు భీం -- ఫారంలను అందజేస్తూ, రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు.అనంతరశీ ఏడవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మారగోని ఆంజనేయులు, పోకల దేవదాసు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు బీ ఫామ్స్ అందజేత



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కి చెందిన అభ్యర్థులకు ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్ ఛార్జ్ డాక్టర్ సమత మంగళవారం బి ఫామ్స్ అందచేశారు. ఒకటవ వార్డు మోత్కూరు బ్రహ్మచారి, రెండవ వార్డు పత్తి ఉమా పార్వతి, మూడవ వార్డు బెల్లంకొండ అంజనేయులు, నాలుగో వార్డు దొంతరబోయిన ధనలక్ష్మి, ఐదు వార్డు బద్దం నిషిత, 6 వ వార్డు కందుకూరు నవనీత, 7 వ వార్డు యేష బోయిన రమణ, 8 వార్డు ఎడ్ల రమాదేవి, 9 వ వార్డు మరాఠి విజయలక్ష్మి,10 వ వార్డు గొడుగు చంద్రమౌళి, 11వ వార్డు పోచం సోమయ్య,12 వార్డు మధు సోమేశ్వరి లకు బి ఫామ్ లు అందచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా సీనియర్ నాయకులు కొణతంనాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, కూరాకుల వెంకన్న, మోత్కూరు, అడ్డగూడూరు అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, నను బోతూ సైదులు, అన్నెపు సత్యనారాయణ, బీసు మధు తదితరులు పాల్గొన్నారు.

## తమ అభ్యర్థిని కిడ్నాప్ చేశారంటూ పిఎస్ లో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ 11 వార్డు అభ్యర్థి దొడ్డిగొర్ల ప్రసాద్ను కిడ్నాప్ చేశారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బూడిద భిక్షమయ్య గౌడ్ తో కలిసి మంగళవారం గ్రామీణపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాస్తూ ఎన్నికల సమయంలో ఇలాంటి అక్రమాలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని ఆయన పేర్కొన్నారు.
కిడ్నాప్కు గురైన బీఆర్ఎస్ అభ్యర్థి దొడ్డిగొర్ల ప్రసాద్ ను వెంటనే సురక్షితంగా విడిపించి తమకు అప్పగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తమ అభ్యర్థిని కిడ్నాప్ చేశారని 11వ వార్డుకు చెం దిన పలువురు మహిళలు ఓటర్లు రహదారిపై కేటాయించి నిరసన తెలిపారు. ఎన్నికల జరపాలని బయట వ్యక్తులను అంగీకరించమని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీపీఐ



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు .కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మద్దతుగా సీపీఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలియజేశారు.సీపీఐ పార్టీ తరఫున పోటీ చేస్తున్న 2వ వార్డు అభ్యర్థి ఎస్కే ఖాతీజ,7వ వార్డు బొలుగురి సుగుణమ్మలు నామినే షన్లను ఉపసంహరించుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి సహకారాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, పాటి మాధవరెడ్డి, మారగోని ఆంజనేయులు, జడల చిన్న మల్లయ్య యాదవ్ సిపిఐ నాయకులు ఎండి అక్బర్పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఏజర్ ఫౌండేషన్



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య సోమవారం గుండెపోటు రావడంతో మృతి చెందారు మంగళవారం వృత్తిని కుటుంబ సభ్యులను ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అందజేసిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు

## పేట బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా విడుదల

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: సూర్యాపేట పట్టణంలోని 48 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా బరిలో నిలిచే వారి జాబితాను మంగళవారం విడుదల చేశారు.1వ వార్డు నుండి రత్నావత్ మౌనిక, 2వ వార్డ్ నుండి కుర్ర నర్సయ్య, 3వ వార్డు నుండి పడిదల సైదులు, 4వ వార్డ్ నుండి భూక్య జ్యోతి,5వ వార్డు నుండి ధరావత్ విజయ, 6వ వార్డు నుండి కస్తూరి కార్తీక్ రెడ్డి, 8వ వార్డు నుండి పోతురాజు ఇందుశ్రీ, 9వ వార్డు నుండి గుండాగాని జానకమ్మ,10వ వార్డ్ నుండి మన్నెం సదా శివారెడ్డి, 11వ వార్డు ఎలుగురి ఇందిర, 12వ వార్డు రాపర్తి మహేష్, 13 వ వార్డు బానోత్ పార్వతి, 14వ వార్డు గాలి సాయి కిరణ్, 15వ వార్డు మద్దికుంట్ల సంధ్య, 16 వార్డు నుండి రంగినేని ఉపేంద్రరావు, 17వ వార్డు నుండి నారెడ్ల జోష్ణ, 18 వ వార్డు నుండి వాంకుడోత్ సక్రు నాయక్, 19వ వార్డు నుండి మడిపల్లి విక్రమ్, 20వ వార్డు చెరుకు శైలజ, 21వ వార్డు నుండి కాసర్ల ఉమా రాణి, 22వ వార్డు నుండి మోత్కూరి దుర్గమ్మ, 23 వ వార్డు నుండి వల్దాస్ స్పందన, 24వ వార్డు నుండి బత్తుల జానకి రాములు, 25వ వార్డు నుండి ఆకుల కవిత, 26 వార్డు నుండి నిమ్మల స్రవంతి, 27 వార్డు నుండి చిరివెళ్ళ లక్ష్మీకాంతమ్మ, 28 వ వార్డు నుండి వల్దాస్ జాని బాబు, 29 వ వార్డు నుండి బూర సుష్మ రాణి, 30 వ వార్డు నుండి మేక భారతి, 31 వ వార్డు నుండి కొండపల్లి సాగర్ రెడ్డి, 32 వ వార్డు నుండి రత్నావత్ సైదులు, 33 వ వార్డు నుండి మీలా వంశీ, 34 వార్డ్ నుండి తాహిర్ బిన్ మన్సూర్, 35 వ వార్డు నుండి ఆదిముల్లా విజయ శ్రీ, 36వ వార్డు నుండి కుమారి రాచకొండ దేవిక, 37 వ వార్డు నుండి అనంతుల దుర్గాప్రసాద్, 38 వ వార్డు నుండి పుట్ట కిషోర్ కుమార్, 39 వ వార్డు నుండి దంతాల సాయి ప్రియ, 40 వ వార్డు నుండి తాహిర్ పాషా, 41 వ వార్డు నుండి ఢిల్లీ పావని, 42 వ వార్డు నుండి అంగిరేకుల నాగార్జున,43 వ వార్డు నుండి బత్తుల ఝాన్సీ లక్ష్మి, 44 వ వార్డు నుండి బిక్కుమల్ల మంజుల, 45 వ వార్డు నుండి గండూరి పావని, 46 వార్డు నుండి ఆంగోత్ సంధ్య, 47 వ వార్డు నుండి కమ్మంపాటి రేణు బాబు, 48 వ వార్డు నుండి యాకుబ్ పాషా తదితరులు కౌన్సిలర్ బరిలో ఉన్నారు.

# కేంద్రం మొండి వైఖరిపై పోరుబాట

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కార్మిక సంఘాల ముఖ్య నాయకులు మునగాల మండల సిఐటియు అధ్యక్షులు బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సోమపంగు జానయ్య డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను చారిత్రాత్మక విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పరిశ్రమల సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను గళం వినిపించాలని నాయకులు కోరారు. అలాగేకేంద్ర ప్రభుత్వ ధోరణిపై తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు కొమ్ముకాసే విధంగా కొత్తగా తీసుకొచ్చిననాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు .ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం వల్ల భవిష్యత్తులో కార్మిక భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక అంశాలను కూడా విస్మరించి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా చట్టాలను సవరిస్తున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కార్మికుల ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందని, హక్కుల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమనినేతలు స్పష్టం చేశారు. మునగాల మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ ఫిబ్రవరి 12న విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి సమ్మె ఆవశ్యకతను వివరిస్తామని, ప్రతి కార్మిక కుటుంబం ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని, అప్పుడే కార్మికుల ఆకాంక్షలు నెరవేరుతాయని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గ స్థాయి (ఎసి లెవెల్) సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం మునుగోడు ఎంపీడీఓ గంగుల యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో సీఎం కప్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. మునుగోడు నియోజక వర్గం వివిధ మండలాల ఎంపీడీఓలు, ఎంఈఓలు, పీడీలు హాజరై, క్రీడా పోటీల నిర్వహణలో మౌలిక సదుపాయాలు, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలపై ప్రణాళిక రూపొందించారు. నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలను ఫిబ్రవరి 5వ మరియు 6వ తేదీల్లో మునుగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మునుగోడు ప్రాంగణంలో నిర్వహించాలని నిర్ణయించారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో సూచించారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అధికారులు ఎంపీడీఓలు, ఎంఈఓలు, పీడీలు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండు వద్ద పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,దళారీ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు సేవ చేసే సంస్థగా మారిపోయిందని దుయ్యబట్టారు. కార్మికుల శ్రమ శక్తిని దోపిడీ చేయడమే కాకుండా, అదనపు శ్రమ శక్తిని కూడా కార్పొరేట్ వర్గాలకు దోచి పెట్టే విధంగా చట్టాలను తయారు చేస్తుందని ఆరోపించారు. అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరించి వేయడంలో బిజెపి ప్రభుత్వం కప్పల మింగే పాములాగా తయారయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బ కొట్టి, వ్యవసాయ కూలీలను బిచ్చగాళ్లు గా తయారు చేసి, వారి ఉపాధి హామీని దెబ్బ కొట్టి, పట్టణాలకు వలస కూలీలుగా తయారు చేస్తుందని అన్నారు. 140 కోట్ల జనాభాలో 100 కోట్ల మంది అర్ధాకలితో జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ ,టియుసిఐ జిల్లా నాయకులు పుప్పాల అంజయ్య, సోమయ్య, రాజు, వీరయ్య, లక్ష్మీ, రాధ, రాములు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని మహాదేవపురం గ్రామంలో వేణుగోపాల స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 15వ తేదీ ఆదివారం నుండి 17.02.2026 వరకు నిర్వహించు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహాదేవపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికా రులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచిం చారు. ఇట్టి సమావేశములో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి దేవాలయ కార్యనిర్వహణాధికారి, రుద్ర వెంకటేశం,సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ ఎస్సై విజయ్,విద్యుత్ శాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు, గ్రామ పంచా యతీ కార్యదర్శి సుష్మిత, ఉప చెవులభవాని కర్ణాకర్ రెడ్డి,మాజీ సర్పం చ్ దేవరకొండ వేణుగోపాల్ వార్డ్ సభ్యులు మునిగాల కృష్ణ,వెంగళ రాజశేఖర్ రెడ్డి, మాజీ ధర్మ కర్తలు కందాడి వెంకట్ రామ్ రెడ్డి,ఎలిమినేటి స్వామి రెడ్డి, చెవుల సత్తిరెడ్డి , టిజి జశ్వంత్ సింగ్,బాల్ రెడ్డి,భూపాల్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు భాదినీ ఆంజనేయులుగౌడ్ ,చెవుల సు రేందర్ రెడ్డి,వెంగళ.శ్రీకాంత్ రెడ్డి, మునగాల సంజీవ పచ్చిమట్ల,బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో మూడు వార్డులు ఏకగ్రీవం

### కోదాడ చరిత్రలో మొదటిసారి ఏకగ్రీవాలు. ఫలించిన మంత్రి,ఎమ్మెల్యే కృషి.

కోదాడ , మేజర్ న్యూస్: కోదాడ చరిత్ర లో మొట్ట మొదటిసారిగా మూడు వార్డుల కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో మూడు వార్డులు ఏకగ్రీవానికి చేరువై చేజారి ఎన్నికలకు వెళ్ళవలసి వచ్చింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు వార్డులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి కమిటీలు వేసి ఏకగ్రీవం చేయడంతో పాటు రెబల్ అభ్యర్థులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. 21వ వార్డు నుండి జ్యోతి శ్రీనివాస్ యాదవ్, అదేవిధంగా చైర్మన్ రైస్ లో ఉన్నట్టుగా పేర్లు వినపడుతున్న 31 వ వార్డు అభ్యర్థిఎర్నేని కుసుమ బాబు, 11వ వార్డు అభ్యర్థి దేవరపల్లి మల్లీశ్వరులు ఏకగ్రీవం అయిన వారిలో ఉన్నారు . ఏకగ్రీవమైన వారిని పార్టీ నాయకులు అభిమానులు అనుచరులు అభినందనలతో ముంచెత్తారు. వరుసగా రెండుసార్లు రాష్ట్రస్థాయిలో జ్యోతి శ్రీనివాస్ యాదవ్ ది రికార్డు..

21 వ వార్డు నుండి ఏకగ్రీవమైన కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ వరుసగా రెండోసారి రాష్ట్రస్థాయిలో రికార్డు సృష్టించారు. గత మున్సిపల్ ఎన్నికల్లోను సుమారు 1100 ఓట్ల మెజార్టీతో గెలిచి రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ సాధించిన రెండో స్థానంగా గుర్తింపు పొందారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏకగ్రీవమైన స్థానాలలో రెండవ స్థానంగా రికార్డు సృష్టించారు.

## రోగులకు పండ్లు పంపిణీ



బీబీనగర్,మేజర్ న్యూస్:జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో కేక్ కట్ చేసి,రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు శ్రీశైలం,రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ దాసరి వీరన్న రాష్ట్ర నాయకులు రాజా రంగారావు,జిల్లా కోశాధికారి బానోతు సురేష్,ఉపాధ్యక్షులు రమేష్,జిల్లా నాయకులు రమేష్ మాధవరెడ్డి శ్యామలత,ప్రకాష్ ,మల్లేష్ బీబీనగర్ అధ్యక్ష కార్యదర్శులు గజం సత్తయ్య ,చక్రపాణి ,శేఖర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ అభ్యర్థులు

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 8 వార్డుల్లో జనసేన పార్టీకి చెందిన ఎనిమిది మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 5 వ వార్డు షేకు నజీమా,7 వ వార్డు ములకలపల్లి మట్టయ్య, 9 వ వార్డు ఏసుమల్ల వెంకటేష్, 10 వ వార్డు చిలక రాజు సైదులు 25 వ వార్డు షేక్ హాసను మియా, 26వ వార్డు గాజ నబోయిన మణి, 27 వార్డు గాజనబోయిన సైదులు , 28వ వార్డు లక్ష్మల్ల రాజేష్ లు ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్స్ లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్ , అర్ అర్ బి యస్ యస్ సి పోటీ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.నవీన్ కుమార్ తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా కు సంబంధించిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. వివరాల కు 9396621492 సంప్రదించవచ్చు.